# మినీకథలు




ట్రింగ్-ట్రింగ్....ట్రింగ్-ట్రింగ్....
ట్రింగ్

"హలో మూర్తి స్పీకింగ్."

"హలో."

"హలో, మూ...."

"హలో! హైద్రాబాదునుంచి కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఎన్ని గంటలకు వస్తుంది? ఏమన్నా లేటుందా?"

"కృష్ణా ఎక్స్‌ప్రెస్ హైదరాబాదునుంచి రాదనుకుంటానండి."

"అదేంటి? కేన్సిల్ అయిందా? లేక పోతే ఏమన్నా ఏక్సిడెంటా?"

"అవ్వేమీ కాదండి."

"మరెందుకు రాదు?"

"అది హైద్రాబాదు నుంచి కాదు. సికింద్రాబాదు నుంచండి వచ్చేది"

"ఎవరయ్యా నువ్వు? జోకు లెయ్యడానికి కూర్చున్నావా అక్కడ లేకపోతే రైళ్ళు ఎప్పుడొస్తాయో చెప్పడానికి కూర్చున్నావా?"

"ఎందుకూర్చున్నానో చెప్పుకోండి చూద్దాం?"

"వాట్ నాన్సెన్స్ యూ ఆర్ టాకింగ్? ఒళ్ళేమన్నా తిమ్మిరి తిమ్మిరిగా వుందా? ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?"

"అసలు మీరెవరితో మాట్లాడుతున్నారో తెలుసా? ఇది రైల్వే ఎంక్వయిరీ కాదు. లారీ ఆఫీసు– అవతలివైపునుంచి అసలు ఎవరు మాట్లాడుతున్నారో. ఏం మాట్లాడుతున్నారో. అది రైట్ నెంబరా. రాంగ్ నెంబరా అని కూడా కనుక్కోకుండానే. విని పించుకోకుండానే. ఆ రైలు ఎన్నిగంటలకు వస్తుంది. ఈ రైలు ఎన్నిగంటలకు వస్తుంది ఎంత లేటుంది అంటూ సుత్తి కార్యక్రమాలు దంచే మీవంటి వాళ్ళని...."

"క్లిక్"

"అసలేం చెయ్యాలో తెలియడం లేదు. ఛస్తున్నాం ఈ వెధవ ఫోన్లతో! రోజుకి వంద ఫోనులు. ప్రాణాలు తీసేస్తున్నారు. మా ఖర్మకాలి ఆ రైల్వే నంబరూ, మా నంబరూ....

(అవతలాయన పెట్టేసి చాలా సేపయింది. అయినా ఈయన.... ఇదే కడుపు మంట.... అంటే–)

—విశ్వనాథ పావనిశాస్త్రి

---

"ఏం దగ్గిర మూడేళ్ళు పనిచేసినట్టు ఓ సర్టిఫికేట్ ఇస్తే ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో రిజిస్టర్ చేయించుకుంటాడు. నెలరోజులలో ఉక్కు ఫాక్టరీలో ఏవో ఉద్యోగాలకి పిలుస్తారట" అన్నాడు కరటక రావు.

"సర్టిఫికెట్ కేంగాని, ఎంప్లాయిమెంట్ కాల్‌లెటర్‌కి సీనియారిటీ అక్కర్లేదా!" అన్నాడు ఆశ్చర్యంగా ప్రేమా ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ అమాయికరావు.

"ఆ తిప్పలేవో మేం పడతాం....ఓ సర్టిఫికేట్ ఒకటి రాసి పడేద్దూ. మా వాడి పేరు శఠకోపం. వయస్సు ఇరవై రెండు. 1979లో టెన్త్ క్లాసు కంపార్ట్‌మెంటల్‌గా పాస్ అయ్యాడు. మనిషి మనవాడే."


"నీలాంటి బిజీమనిషి నా దగ్గిరికి రావడమే ఓ విశేషం. ఆ అబ్బాయి వివరాలు ఓ చిన్న స్లిప్‌మీద రాసి ఇయ్యి. టైప్ చేయించి సంతకం చేసి ఇస్తా."

"థాంక్స్."

ఇంటర్ కామ్‌లో స్టెనోకి విషయం డిక్టేట్ చేసి, 'గత మూడు సంవత్సరాల నుండి ఆ రోజు వరకూ ప్రేమా ఇండస్ట్రీస్‌లో వర్కర్‌గా పనిచేసినట్టు, కాండక్టు, కారెక్టర్ చాలా మంచిదని, నిజాయితీ పరుడనీ, భవిష్యత్‌లో మంచి జరగాలని కోరుతూ,' ఓ సర్టిఫికెట్ ఇచ్చాడు ప్రేమా ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్.

"థాంక్స్ సర్.... మళ్ళీ కలుస్తాం."

శ్రమపడి సర్టిఫికేట్ ఇప్పించినందుకు ఓ వందరూపాయిలు ఫీజ్ తీసుకొని మరో పనిమీద అర్జంట్‌గా వెళ్ళిపోయాడు కరటక రావు.




"వట్సాల్ రైట్"

"ఓ.కె. బై"

"బై"

బైటకి వచ్చాక శఠకోపం నుంచి తను

ఓ వారం తర్వాత ఈ క్రింది లాయర్ నోటీస్ ప్రేమా ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ అందుకున్నాడు.

"నా క్లయింట్ శఠకోపం మీ ప్రేమా

ఇండస్ట్రీస్‌లో గత మూడు సంవత్సరాలుగా వర్కర్‌గా పని చేసినట్టు, మీరు సరిగా జీతాలు ఇవ్వకుండా ఉ ద్యో గ ం నుంచి సడన్‌గా తొలగించినట్టు తెలియజేశారు. మూడు సంవత్సరాలుగా మీ దగ్గర పని చేస్తూ వుంటే ఉద్యోగం ఎందుకు పెర్మనెంట్ చెయ్యలేదో తెలియచేస్తూ, వెంటనే అతన్ని ఉద్యోగంలోకి తీసుకొని, అతని ఉద్యోగం పెర్మనెంట్ చేసి అతనికి రావలసిన జీతం బాకీ మొత్తం వెంటనే చెల్లించక పోతే చట్టరీత్యా మీపై తగుచర్య తీసుకోవలసివస్తుందని హెచ్చరిస్తున్నాను.

దీని కాపీ ఫాక్టరీ ఇన్‌స్పెక్టర్ కార్యాలయమునకు పంపడమైనది.

ఇట్లు

10-8-82, జిత్తు జలగారావు

విశాఖపట్నం అడ్వకేటు

—భమిడిపాటి అనంతనారాయణ

---

అదో పంపు. దానిచుట్టూ ఓ ఐదుబిందెలు.

పంపుదగ్గర బిందెలు నిశ్శబ్దంగా ఉండడం సాధ్యమయ్యే పనేనా ? ఐదు బిం దె లూ మాట్లాడుకుంటున్నాయి. కొంచెం బిగ్గరగానే మాట్లాడుకుంటున్నాయి. అప్పు డప్పు డు మాత్రం గబుక్కున ముందుకి వంగి చాలా నిదానంగా, అతి నెమ్మదిగా మాట్లాడుకుంటూ, మళ్ళా యథాస్థానంలోకి వచ్చి, మళ్ళీ తమ మామూలు స్థాయిలో మాట్లాడుకుంటున్నాయి. అది అలా రొటీన్‌గా, వాటి జీవితాలతోపాటు సాగిపోతూ వుంటుంది.

ఆ రోజు, మామూలుగా తెల్లార్లేదు. మామూలుగా తెల్లారితే, యింతగా చెప్పుకోడానికేముంది? సూర్యుడు పడమట ఏమన్నా ఉదయించాడేమోనని ఊళ్ళోవాళ్ళకి అనుమానం వచ్చింది. కొంచెం ఆలస్యంగా లేచిన వాళ్ళు మాత్రం సూర్యుడి గురించి ఖచ్చితంగా అడిగారు. నా ఫ్రెండ్ మూర్తిగాడు 7 గంటల వార్తలు వినడానికి గబగబా లేచి వెళ్ళిపోయాడు. ఏమన్నా అమెరికా, రష్యాలు గాఢస్నేహితు లయిపోయారేమోనని వార్త వస్తుందేమోనని. అలా అందరం రకరకాలుగా ఊహాగానాలు చేసుకుంటూనే వున్నాము. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే, ఆ రోజు ఐదు బిందెలూ నిశ్శబ్దంగా వున్నాయి.

మామూలు నిశ్శబ్దం కాదు. భయంకర నిశ్శబ్దం.

టప్‌టప్ మంటూ నీళ్ళ శబ్దం మాత్రం భయంకరంగా విన్పిస్తోంది. నా కూ్కడా ఏమిటో అర్థం కాలేదు.

అంత సఖ్యంగా, అంత యూనిటీగా, ఊళ్ళో అందర్నీ భయపెట్టేవాళ్ళు యిలా కోపంగా, అంత మూగగా ఉన్నారంటే, నాకే కాదు, ఏమీ పట్టించుకోని మా తాత కూ్కడా అర్థం కాలేదు.

ఇంతలో మా ఆఖరి చెల్లి పరుగెత్తుకుంటూ వచ్చింది. లైవ్ కాని ప్రత్యక్ష వ్యాఖ్యానం వినిపించింది.

* * *

"అబ్బాయంటే రా జ శే ఖ ర ం లా వుండాలి" అన్నిటిలోకి చిన్న బిందె వ్యాఖ్యానం.

"రాజశేఖరమంటే ఎవరే?" అంటూ కొంచెం వయసు మళ్ళిన బిందె ప్రశ్న.




"'రాజశేఖరం' అంటే తెలీదూ?" చిన్న బిందె విడ్డూరం.

"ఇదెక్కడి చోద్యమమ్మా? రాముడిలా ఉండాలి అను, లేకపోతే కృష్ణపరమాత్మలా ఉండాలి, అను. అలా అంటే తెలుస్తుంది గానీ, యిలా రాజశేఖరం అంటే ఎలా తెలుస్తుందీ?".... యింకో పెద్ద బిందె విసుగు.

"రాజశేఖరం అంటే తెలీదా? సులోచన గారి నవల్లో హీరో!

ఆరడుగుల పొడవూ ........" వర్ణనతో పాటు ఓ ఆశ్చర్యం.

అలా, అలా మాటా మాటా పెరిగి, అది యుద్ధమై, డైలాగ్ కమ్ యాక్షన్ నుంచి మూకీలోకి వచ్చింది.

అదీ సంగతి.

ఓ వారం రోజులపాటు అలా ఆ మూకీ ఏ అడ్డంకులూ లేకుండా సాగింది. వాళ్ళ సంగతి ఎలా ఉన్నా, ఊళ్ళోవాళ్ళకి మాత్రం చాలా హాయి అనిపించసాగింది.

కానీ అంతలోనే మళ్ళీ ఓ ఘోరం జరిగిపోయింది.

ఓ రోజు పంపు దగ్గర, ప్రొద్దున్నే, మళ్ళా ఐదు బిందెలూ చాలా సంఖ్యగా, మామూలు రీతిలో మాట్లాడుకుంటున్నాయి.

దానిక్కారణం, మా మూ లు వి ష యమా ? అబ్బే, చాలా పెద్ద విషయం.

వాళ్ళ శత్రువైన కామాక్షమ్మగారి అమ్మాయి పెళ్ళి కుదిరింది. పెళ్ళి కొడుకు, అదిగో వాళ్ళు పోట్లాడుకున్నారే, అలాటి హీరో లక్షణాలు అంతో, కొంతో వున్న వాడు.

"కట్నం ఎంతో సరిగ్గా తెలిసిందా?" పెద్ద బిందె ఎంక్వయిరీ. "ఆఁ, ఆ పిల్లాడికి ఏదో వుండి వుంటుంది. లేకపోతే ఈ కామాక్షమ్మ కూతుర్నే చేసు కో డా ని కి వస్తాడా ?—" యింకో పెద్ద బిందె ఉక్రోషం. అదిగో, అలా మళ్ళా కథ మొదలు.

— పి. హేమలత